# సాగర కోయిల

-ఎం. ఆర్. అరుణకుమారి

"నల సిద్ధార్థుల నిర్లక్ష్యానికి నువ్వు వారసుడవైతే దమయంతి యశోధరల దుఃఖానికి నేను వారసత్వం తీసుకోక తప్పదు కదా!" గుండెల్లో నుండి పొంగుతోన్న విషాదం సింధు గొంతులో!

''అంత దుఃఖం కల్గిందా నీకు?!?'' ఆశ్చర్యపోయాడు విజయ్.

"అంటే... ఏంటి నీ ఉద్దేశ్యం? పోరా! నీతో మాట్లాడ్డం నాదే బుద్ధి తక్కువ!" విసురుగా లేవబోతున్న సింధును తన వేపు లాక్కున్నాడు విజయ్ బలంగా.

''సారీరా! ఎక్స్ట్రీమిలీ సారీ మై కన్నా!'' గింజుకొంటున్న సింధును తన కౌగిలితో బంధించి ఆమె నుదురు, తల ముద్దాడుతూ చెప్పాడు. "నిన్ను బాధ పెట్టాలని కాదురా! నీకు చెప్పే టైం లేకపోవడమే! అక్కడికీ రెండు మూడు సార్లు ఫోన్ చేశాను. నువ్వు లేవు ఆఫీసులో!"

సింధు అతని గుండెల్లో తలదూర్చి వెక్కి వెక్కి ఏడుస్తోంది. చిన్న వయస్సులోనే జీవన పోరాటం మొదలెట్టింది. ఎన్నో ఆటుపోటు కెరటాలు... ఎంత బలంగా ఢీకొంటున్నా... చెదరని శిలలాంటి సింధు... ఏడుపంటే అసహ్యించుకొనే సింధు ఏడుస్తోంది.

"విజ్జీ! మై లవ్! నీకెలా చెప్పను? నువ్వు లేకుండా నేను బతకలేను. నిన్ను చూడకుండా ఒక్క రోజు కూడా ఉండలేను. ఏమై పోయావో అని ఎంత బాధ పడ్డానో!"

"నేను మాత్రం ఉండగలనా? ఆఫీసు పని... వెళ్ళక తప్పలేదు" విజయ్ ఆమె కళ్ళు తుడిచాడు. "అసలిదంతా నీవల్లనే! ఈసరికి పెళ్ళయి ఎంచక్కా హైదరాబాద్‌లో కాపురం పెట్టేసే వాళ్ళం. ఇక్కడుండొద్దన్నావని ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నా ఎంతో కష్టపడి. తీరా ట్రాన్స్‌ఫర్ వచ్చాక మూడ్నెల్లు ఆగమన్నావు. మా ఎం.డి.ని బ్రతిమాలాడి వచ్చాను ఇంకో నెలలో వచ్చేస్తానని తెలుసా?"

విజయ్ చెబుతూంటే సింధు మౌనంగా ఉండిపోయింది ఎగిసిపడుతున్న అలల వేపు చూస్తూ! నిరంతరాయంగా పరుగులు తీస్తున్న ఈ అలలు అలసిపోవా? తన వల్ల ఎన్ని ఇబ్బందులొచ్చినా విజయ్ విసుక్కోడా? వాటినన్నిటిని ఎదుర్కోగలడా? తమ పెళ్ళి, కాపురమూ సజావుగా సాగిపోతాయా? ఆలోచనలు చిక్కుపడుతున్నాయి.

"దాహమేస్తుంది. చెరకు రసం తాగుదామా?"

అనంత జలరాశితో సాగరమే ఎదురుగా ఉన్నా దాహం తీర్చలేదు కదా! నిట్టూర్చి లేచింది విజయ్ చెయ్యినందుకొని. మనసు బరువు మోయలేనట్లు అడుగులు భారంగా పడ్డాయి.

ఆటో దిగి, తలుపు తాళం తీసేసరికి అమ్మ రాసిన ఉత్తరం పడి ఉంది.

"హుఁ!" అప్రయత్నంగా నిట్టూర్పు వచ్చింది. ఉత్తరం తీసి టేబుల్ పైకి గిరాటేసి పడక మీద వాలిపోయింది. ఏం రాసిందో! తెలిసిందే కదా! చదవాల్సిన పని లేదు. చెల్లెళ్ళలో ఒకరికి నెల తప్పిందనో, మరొకరికి సీమంతం చెయ్యాలనో, ఇంకొకరి కూతురికో, కొడుక్కో బర్త్‌డేకి బట్టలు, గొలుసు కొనివ్వాలనో, బావ మళ్ళీ డబ్బుల కోసం వేధిస్తున్నాడని అక్క ఉత్తరం రాసిందనో, తమ్ముడి ఫీజులు కట్టాలనో, వీధిలో అందరికి ఉండి తమింట్లో లేని వస్తువుల జాబితానో, ఈసారి వచ్చేటప్పుడు ఖరీదైన చీరలు తెమ్మనో... ఏం రాసినా... చివరాఖర్న మాత్రం "నీ ఆరోగ్యం జాగ్రత్త!" అని రాయటం మర్చిపోదు.

ఇంటికెళ్ళినా అంతే! చిత్రగుప్తుని చిట్టాలా కోరికల లిస్టు చదువుతూనే ఉంటుంది గాని 'అక్కడ నువ్వెలా ఉన్నావు?' అని అడగదు.

వెళ్ళగానే 'బాగున్నావా?' అని కూడా అడగదు. 'ఎన్ని రోజులుంటావు?' అంటుంది.

ఇంత దూరం నుండి ప్రయాణం చేసిన అలసట, పని ఒత్తిడితో అలసిన మనశ్శరీరాలు అమ్మ ఒడిలో సేద తీర్చుకోవాలన్న ఆశ... అమ్మ అలా అడగ్గానే ఒక్కసారిగా... మనసు గోడల్ని బలంగా తాకి కోత పెట్టి మరీ విరిగే అలలా... కలుక్కుమని.... ఎంత బాధనిప్పిస్తుందో!

"గోవాలో... పెద్ద కంపెనీలో... పెద్ద ఉద్యోగమన్న మాటే గాని.. శెలవు పెడితే జీతం ఇవ్వరు. ఒక్క రోజు అయినా నష్టపోతాం కదా!" అమ్మ మాటల్లో అమాయకత్వం ఉందో, శ్లేష ఉందో, సంజాయిషీ ఉందో తనెప్పటికీ తేల్చుకోలేకపోతుంది. అమ్మకు తనకన్నా... తన సంపాదనే ముఖ్యమా? అన్న ఆలోచన మాత్రం గుండె సంద్రంలో తుఫాను రేపుతుంది.

"నువ్వే లేకపోతే ఈ సంసార నౌక ఎప్పుడో మునిగిపోయి ఉండేది. ఈ ఏడాది తమ్ముడి చదువైపోతే... నువ్వంత కష్టపడనక్కరలేదు. వేళాపాళా లేని ఉద్యోగ మంటివి కదా! ఆరోగ్యం జాగ్రత్తమ్మా!" వచ్చేటప్పుడు వీధి గుమ్మం దగ్గర వీడ్కోలు.

"నేనిక వెళ్ళను. నా వల్ల కాదా ఉద్యోగం

చెయ్యటం! నా మనసు చితికిపోతోంది" అనుకుంటూ ఇంటికెళ్తుందా! కనీసం రెండ్రోజులైనా ప్రశాంతంగా ఉండలేదు.

తను మనశ్శాంతిగా, ఆనందంగా ఉండగల్గేది ఒక్క విజయ్ సమక్షంలోనే! తన నుంచి ఏమీ ఆశించని నిష్కల్మషమైన, నిస్వార్థమైన ప్రేమ అతనిది. తనను ముద్దుపెట్టుకోవటం, కౌగిలించుకోవటం,... అంతవరకే! ఏ పరిస్థితుల్లోనూ నిగ్రహం కోల్పోడు. హద్దు మీరడు. ఓ వర్షపు సాయంత్రం తనే ఉద్రేక పడింది.

''పెళ్ళయ్యాకే శోభనం!'' సున్నితంగా తిరస్కరించాడు తన కోరికను.

''శోభనం?!?'' ఆశ్చర్యం! ఉద్వేగం!! భరించలేకపోయింది.

"విజ్జీ!" అతన్ని అల్లుకుపోయి ఏడ్చేసింది బిగ్గరగా! "ఎగతాళి చేస్తున్నావా?"

"ఛ! ఛ!" కంగారు పడ్డాడు. "పెళ్ళి, తాళి, కాపురం, పిల్లలు... అన్నీ సాంప్రదాయబద్ధంగా ఉండటం ఇష్టమని నువ్వే చెప్పావో సారి గుర్తు లేదా? అందుకని... అంతే!'' తన మనసెక్కడ నొచ్చుకుందోనని ఎంత బాధపడ్డాడో! తననెంతగా ఓదార్చాడో! తను బాధపడితే భరించలేడు. ఎందుకంత ప్రేమో తనంటే?

నిజంగా అతని ప్రేమకు తను అర్హురాలు కాదు. అతను పెళ్ళి ప్రపోజల్ తెచ్చినప్పుడు తనసలు ఒప్పుకోనే లేదు. అతను తనను కన్విన్స్ చేయటానికి ఇతిహాసాలు, పురాణాలు, చరిత్ర, ప్రస్తుత కాలంలోని ప్రముఖ వ్యక్తుల్ని... వారి జీవిత గాథల్ని ఎంతో ఓపికగా వివరించాడు. విశ్లేషించాడు.

''తప్పొప్పులను నిర్వచించటానికి గాని, నిర్ధారించటానికి గాని ప్రామాణికమైన ప్రాతిపదికలు, కొలమానాలేమీ లేవు. వారి వారి స్థితిగతులను, కాలమాన పరిస్థితులను బట్టి మనిషి తనంత తాను ఏర్పరచుకొనే నియమ నిబంధనలను బట్టే ఇది తప్పు. ఇది ఒప్పు అనుకుంటామే గాని, నిజానికి ఒకరికి తప్పన్పించింది, ఎదుటి వారికి ఒప్పు కావచ్చు కదా! అంతెందుకు. మనుషులంతా ఒకటే అయినప్పుడు ఒక పనిని స్త్రీ చేస్తే తప్పు, పురుషుడు చేస్తే ఒప్పు అనటం మాత్రం సబబా?"

విజయ్ నడిచే విజ్ఞాన ఖని! ఏ విషయాన్నయినా చక్కగా విశదీకరించగలడు. అతని మాటల మత్తులో తన మనసెక్కడ మెత్తబడి పోయి, సరే అనేస్తుందేమోనని భయపడి నోరు తెరవలేదు తను. కానీ బిగదీసుకొన్నకొద్దీ గుండె పొరలు విచ్చుకొని ఆశలు మొలకెత్తటం తనకు తెలుస్తూనే ఉంది.

"సారీ! నీకిష్టం లేకపోతే బలవంతం ఏమీ లేదు. కానీ నీ కోసం నేను ఎన్ని సంవత్సరాలైనా వేచి వుంటాను". అతని సహనానికి ఇంకా పరీక్ష పెట్టలేక, తనను తను నిలువరించుకోలేక కన్నీటితో అతన్ని అభిషేకించింది.

"నా బంగారూ! బంగారం బంగారమేరా! దానికి మలినమేంటి? నా కన్నా! పిచ్చి పిచ్చి ఆలోచనలు మానేసెయ్! చెల్లెళ్ళు, తమ్ముడు.. బాధ్యతలు తీరాయి కదా! ఇహ నీ కోసం నువ్వు బతుకు. నీ ప్రేమతో నా బతుకు పండించు". ఒళ్ళోకి తీసుకొని తల నిమురుతూ ఆర్తిగా లాలిస్తున్న విజయ్ సంస్కారానికి, విశాల హృదయానికి చేతులెత్తి నమస్కరించింది. వారింపుగా ఆ చేతుల్నందుకొని గుండెకు అదుముకొన్నాడు.

"అతను చెప్పింది నిజమే కదా! నువ్వతన్నేం మోసం చెయ్యడం లేదు. ఎందుకు నీకు గిల్టీనెస్? ఇకనైనా నీకంటూ ఒక జీవితం నిర్మించుకో!" అంటూ ప్రాణ స్నేహితురాలు మనీషా ఓ వైపు బ్రెయిన్ వాష్ చేస్తూనే వుంది.

కానీ తమ్ముడి చదువింకా పూర్తి కాలేదు. అయిన వెంటనే ఉద్యోగం రాదు కదా! అమ్మా నాన్నలకు ఎంతో కొంత బ్యాంకులో వెయ్యాలి. ఇన్నేండ్లు తనిచ్చిన డబ్బంతా కూతుళ్ళ పెండ్లిళ్ళు, పురుళ్ళు, కొడుకు చదువూ... అమ్మ మిగిల్చి ఉంటుందని నమ్మకం లేదు. తన బాధ్యతలు విజయ్ మొయ్యటం ఇష్టం లేదు. అందుకే ఓ మూడ్నెల్లు గడువు కోరింది. రేయింబవళ్ళు కష్టపడి కొంత మొత్తాన్ని అమ్మ చేతికిచ్చేసి... అప్పుడు తానిక ఉద్యోగం మానేసి పెళ్ళి చేసుకోబోతున్నట్లు చెబుదామని ఆలోచన!

ఆలోచనలతో తల తిరిగిపోతోంది. నిద్ర పట్టడం లేదు. ఈ మధ్య బాగా నీరసంగా ఉంటోంది. అప్పుడప్పుడూ జ్వరం కూడా వస్తోంది. బహుశా పని ఒత్తిడి ఎక్కువైనందువల్లనేమో!

"ఆరోగ్యం జాగ్రత్త!" అమ్మ మాటలు గుర్తొచ్చి ఎప్పట్లా నిర్లక్ష్యంగా నవ్వుకోలేకపోయింది. 'రేపోసారి డాక్టరు దగ్గర కెళ్ళాలి వీలు చేసుకొని' అనుకొని, ఓ నిద్ర మాత్ర మింగి బలవంతంగా కళ్ళు మూసుకొంది.


★ ★ ★

కళ్ళు తెరిచే సరికి ఎదురుగా తన మొహం లోకే ఆతృతగా, ఆదుర్దాగా చూస్తున్న విజయ్! నీరసించిన అతని మొహంలో, కళ్ళల్లో ఎంత మెరుపో! ఆస్పత్రి వాతావరణం... తానింకా బతికే ఉందన్న నిజాన్ని గ్రహింప చేస్తోంది. విధికే కాదు మృత్యువుక్కూడా తనంటే చిన్న చూపేనా? గుండెనెవరో కోస్తున్నారు నిర్దాక్షిణ్యంగా!

"మనీషా! చూడండి. సింధు... సింధు కళ్ళు తెరిచింది'' ఆనందంతో విజయ్ మాటలు తడబడుతున్నాయి, కళ్ళల్లో నీటి పొరలు

రండి. మీరొచ్చాక నేను ఇంటికెళతాను. ఇంకేం పర్లేదన్నారు కదా డాక్టరు. వెళ్ళండి" మనీషా బలవంతపెట్టటంతో ఇష్టం లేకపోయినా బయల్దేరాడు విజయ్.

"ఎందుకిలాంటి పని చేశావ్? అతనేమై పోవాలని?" కాస్త తేరుకున్నాక అడిగింది మనీషా. "ఎన్ని నిద్రమాత్రలు మింగావు తల్లీ! డాక్టరసలు నమ్మకమే లేదన్నాడు. అతని ప్రేమ, సేవ, మంచినీళ్ళలా ఖర్చు పెట్టిన డబ్బు.. నిన్ను




బతికించాయి. ఎంత తపన పడ్డాడో తెలుసా? నిజంగా నువ్వే జన్మలో ఏ బంగారు పూలతో ఏ దేవుడ్ని కొలిచావో గాని అతన్లాంటి గొప్ప మనిషిని పొందగల్గావు."

మనీషా మాటల్లో అతిశయోక్తి లేదని తెలుసు? నిజమే? పాప పంకిలమైన నాకు 'విజయ్' అనే వరాన్నిచ్చిన ఆ దేవుడే అతన్తో కలసి ఉండకూడదన్న శాపాన్ని ఇచ్చాడు" హృదయవిదారకంగా ఏడుస్తున్న సింధు మాటలు మంచుపిడుగుల్లా కురిశాయి.

"అవును మనీషా! నాకు ఎయిడ్స్!"

కమ్ముకొస్తున్నాయతనికి.

భరించలేనట్లు కళ్ళు మూసుకొంది. ఇంకా ఎక్కడున్నాయో కన్నీళ్ళు... కళ్ళ చివర్ల నుండి జారి దిండును తడుపుతున్నాయి.

"రెండ్రోజులుగా అతను పడ్డ నరకయాతన చాలు. ఇంకా అతన్ని బాధపెట్టకు. ఏదీ నోరు తెరూ!" అంటూ వేడి వేడి పాలు తాగించింది మనీషా. కొంచెం సత్తువ వచ్చినట్లయింది. కళ్ళు తెరిచి వాళ్ళను చూసే ధైర్యం లేదు.

"మీరు ఇంటికెళ్ళి స్నానం చేసి ఏదేనా కాస్త తిని